క్లుప్తంగా

సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీగా తరలిన ప్రజలు

అమరావతిలో శుక్రవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారబస్సు యాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలి వెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు, పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు సభకు తరలివెళ్లారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

క్రోసూరు:మండల కేంద్రంలో గ్రంథాయలంలో ఈ నెల 14 నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వై.వీరాంజమ్మ శుక్రవారం తెలిపారు. మొదటి రోజు బాలల దినోత్సవ వేడుకలు, పుస్తక ప్రదర్శన జరుగుతుందని వివరించారు. తదుపరి రోజు నుంచి గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ వ్యక్తులను స్మరించుకొనుట, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, మహిళా దినోత్సవ కార్యక్రమం, ముగింపు రోజున అక్షరాస్యత దినోత్సవం, బహుమతుల ప్రదానం జరుగుతాయని తెలిపారు. కావున విద్యార్థులు, యువకులు, గ్రామపెద్దలు హాజరై గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

బాణసంచా అమ్మకాలకు అనుమతి తప్పనిసరి

క్రోసూరు: దీపావళి బాణసంచా అమ్మకాలకు తప్పనిసరిగా అనుమతి ఉండాలని ఇన్‌చార్జి ఎస్‌ఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వివరిస్తూ అనుమతి లేకుండా బాణసంచా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. బాణసంచా అమ్మే ప్రదేశాలలో సేఫ్టీ పరికరాలు ఉంచాలని సూచించారు. బాణసంచాను అక్రమంగా నిల్వ ఉంచే వారిపై , విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రబీలో వర్షాధారపంటలే సాగుచేయాలి



నకరికల్లు: రబీలో వర్షాధార పంటలైన మినుము, పెసర, శనగలను సాగుచేయాలని పిడుగురాళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుములో ఎల్‌బీజీ 904, ఎల్‌బీజీ 932, జీబీజీ 1, జీబీజీ 45 రకాలు, పెసరలో ఎల్‌జీజీ 460, ఎల్‌జీజీ 479 రకాలు, శనగలో జేజీ 11, కేఏకే 2 రకాలను సాగుచేస్తే మంచి దిగుబడులు సాధించ వచ్చన్నారు. మొక్కజొన్న పంటకు కనీసం 5 నుంచి 6 నీటితడుల అవసరం ఉంటుందని అన్నారు. మొక్కజొన్న బావి, బోరుబావి నీటి వసతి ఉన్న భూముల రైతులు మాత్రమే సాగు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కాండ్రు బిక్షమయ్య, మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

వేషం మార్చి.. డీజిల్ కాజేసి..

దొంగల ముఠాలో యువకుడి అరెస్టు



రొంపిచర్ల : మండలంలోని మర్రిచెట్టుపాలెం గ్రామ సమీపంలో హైవేపై ఆగి ఉన్న లారీల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాలోని ఒకరిని శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రూరల్ సీఐ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోనై దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ముఠాకు చెందిన కుంబా తాతారావును అరెస్ట్ చేశామన్నారు. సుబ్బయ్యపాలెం రాష్ట్ర రోడ్డుపై పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి ఈ వాహనాన్ని ఆపారు. తాతారావు పట్టుబడగా, మరో ఇద్దరు పరారీ అయ్యారు. పరారీ అయన వారిలో కొలికొండ వెంకట్రావు, కోనంకి వెంకట శివరామ్‌లు ఉన్నట్లు తెలిపారు. వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. క్రోసూరి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన తాతారావుకు వెంకట శివరాములతో పరిచయమైంది. వీరు పేకాట, మద్యపానం లాంటి దురవ్యసనాలకు లోనై దొంగతనాలు చేస్తున్నారు. ఈ క్రమంలో సులభంగా దొంగతనాలు చేయాలని హైవే రోడ్డుపై ఆగి ఉన్న లారీల నుంచి డీజిల్ దొంగతనాలు చేస్తున్నారు. డీజిల్ దొంగతనాలు కూడా తెలుగు భాష మాట్లాడే వారి లారీలు కాకుండా ఇతర భాష మాట్లాడేవారి లారీల నుంచి డీజిల్ దొంగతనాలు చేస్తున్నారు. వారికి తెలుగు రాదని, పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేయరనే ఉద్దేశ్యంతో ఆ లారీలను ఎంచుకుంటున్నారు. మర్రిచెట్టుపాలెం గ్రామంలో హేవేపై ఆగి ఉన్న లారీ నుంచి అయ్యప్ప స్వాముల వేషధారణలో ఉండి పైపుతో డీజిల్ దొంగిలిస్తున్నారు. అనుమానం వచ్చిన లారీ డ్రైవర్ రాజాల అంకిరెడ్డి కేకలు వేశాడు. వారు కారులో పారిపోయారు. లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కుంబా తాతారావును పట్టుకున్నట్లు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిలో జగన్ ఘనత



దేచవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలు ప్రజలకు అందజేస్తున్న గుంటూరు మార్కెట్‌యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి

నకరికల్లు: రాష్ట్రంలో రాజన్న రాజ్యం సాగాలన్నా, సుభిక్ష పాలన జరగాలన్నా సరైన ముఖ్యమంత్రి ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కండ్లకుంట గ్రామంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే బుక్‌లెట్‌లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలు కులమతాలకు, పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు, చేతివృత్తుల వారికి, ఒంటరి మహిళలకు, వితంతువులకు ఇలా ప్రతి వర్గానికి సంక్షేమం అందుతూనే ఉందన్నారు. ఇంత పెద్దఎత్తున గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని అందుకే ప్రజలు మళ్లీ జగనే కావాలని అంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కంఠమనేని కోటయ్య, ఉప సర్పంచ్ కంఠమనేని చందు, టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు అలపర్తి భాస్కరరావు, బైరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ గిరిధర్, చట్టి అప్పయ్య, గాలి చంద్రయ్య, అట్లూరి పొలేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి వైఎస్సార్‌సీపీ పట్ల విశేష స్పందన

నకరికల్లు: ఏ ఇంటికి వెళ్లి అడిగినా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. మండలంలోని దేచవరం గ్రామంలో బుధవారం రాత్రి పల్లె నిద్రలో పాల్గొన్న ఆయన మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ఇంటింటికి తిరిగారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్ల, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరినట్లు లబ్ధిదారుల నుంచి తెలుస్తుందని అన్నారు. గ్రామంలో రూ.34కోట్ల 37లక్షల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వస్తున్న విశేష స్పందన వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ నామేపల్లి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ భవనం రమణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు దొండేటి కోటిరెడ్డి, ఏరువ పెద్దిరెడ్డి, గుత్తికొండ నన్నేసా, పమ్మి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

ముప్పాళ్ల: ఎన్నికల హామీలతో పాటు ప్రతి పేదవాడి సంక్షేమాభివృద్ధికి పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ చెప్పారు. మండల కేంద్రం ముప్పాళ్ల సచివాలయంలో శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆరు వందల హామీలిచ్చి ఆరు హామీలు కూడా అమలు చేయని చంద్రబాబునాయుడు ఎక్కడ, ఇచ్చిన హామీల్లో 98% అమలు చేసి, ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ అని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగ పదవుల్లో సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో బొడ్డురాయి సెంటర్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బ్రాటన్ స్కూల్‌లో నిద్రకు ఉపక్రమించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, వైస్ ఎంపీపీ చిరుగూరి రాయన్న, సర్పంచ్ మేడబలిమి సతీష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ముప్పాళ్ల సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిరిగిరి గోపాలరావు, బీసీ కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, గద్దల కృపారావు, ఎస్.కె. ఖాశిం, ఎస్.కె.అజ్గర్‌వలి, ఊటా శ్రీనివాసరెడ్డి, ఎస్.కె.హుస్సేన్, సచివాలయ కన్వీనర్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



ముప్పాళ్ళ సచివాలయం వద్ద సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మకాయల రాజనారాయణ



గ్రామ సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు

పేదలకు మేలు జరగాలంటే జగనే రావాలి

రాజుపాలెం: రాష్ట్రంలో పేదలకు మేలు జరగాలన్నా బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా, రాష్ట్రానికి మరలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, లాయర్ పక్కాల సూరిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని రాజుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును సూరిబాబు నాయకులతో కలసి ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో ఉన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ పులిబండ్ల అశోక్ అధ్యక్షత వహించారు. పక్కాల సూరిబాబు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు జగనన్న అందించారని కొనియాడారు. రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థకు రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తి జగనన్న అని కొనియాడారు. గ్రామ సచివాలయం పరిధిలో 9,956 మంది జనాభాకు రూ.27 కోట్లు ఖర్చు చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో లేరని అన్నారు. ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతాశ్రీనివాసరెడ్డి, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, మండల యూత్ కన్వీనర్ బత్తుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల తరపున పెత్తందారులతో యుద్ధం చేసేందుకు జగనే కావాలి

సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

సత్తెనపల్లి: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు, మధ్యతరగతి ప్రజలు తలెత్తుకొని బతికేందుకు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన గ్రామంలో గురువారం రాత్రి బస చేసి శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా గ్రామంలో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేదల తరపున పెత్తందారులతో యుద్ధం చేసేందుకు జగనే కావాలన్నారు. జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకొని బతుకుతున్నాడని, దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు జగనే కావాలన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు .. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి మళ్లీ జగనన్నని సీఎం చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే 'వై ఏపీ నీడ్స్ జగన్' అని అన్నారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తంరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి, పాకాలపాడు పీఏసీఎస్ చైర్మన్ కొర్లకుంట వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు వద్దుల వేమారెడ్డి, సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, సంకటి శ్యాంసన్, నందిగామ యల్లమంద, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, రవీంద్రారెడ్డి, గాలి వెంకటేశ్వరరావు, గుగ్గిలం అంకమ్మ, కె.శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, కాశిమాల ఓబయ్య, బిల్లా.రవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దమక్కెనలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి

పల్లెనిద్రలో మాజీ ఎమ్మెల్యే యర్రం ..

నకరికల్లు: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కండ్లకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులతో, నాయకులతో పార్టీ అంశాలపై చర్చించిన ఆయన అక్కడే భోజనం ముగించుకొని పల్లెనిద్రలో భాగంగా మాజీ సొసైటీ అధ్యక్షుడు కంఠమనేని కోటయ్య గృహంలో బస చేశారు.

ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం జగనే కావాలి

- వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి
- పట్టణంలోని 27, 29 వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

సత్తెనపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి అన్నారు. పట్టణంలోని 27, 29 వార్డులకు సంబంధించి 3వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమలవుతున్నాయన్నారు. కోవిడ్ కష్టకాలంలో సైతం ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా కొనసాగించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. 2019కి ముందు పరిస్థితిని .. ఆ తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఎన్నికలు వస్తున్న క్రమంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న నాటకాలను ప్రజలంతా గమనించాలన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి నాడు రాజశేఖరరెడ్డి, నేడు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి మాటల్లో చెప్పేది కాదన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అందించిన సంక్షేమ పథకాలు పొందని ఇల్లు లేదన్నారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన జగనన్న పాలనపై రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి మాట్లాడారు. 3వ సచివాలయం పరిధిలో చేపట్టిన సంక్షేమ పైలాన్‌ను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి గృహంలో ఆయనతో పాటు చల్లంచర్ల సాంబశివరావు, షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్‌లు రాత్రి బస చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, నాయకులు ఆకుల రమేష్, శెట్టి ఆనంద్, షేక్ మహమ్మద్ గని, హనుమంతరావు, వెంకట్రావు, లోకా మాధవ, మల్లిఖార్జున రెడ్డి, నాగుర్ బాషా, స్వాతి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలోని 3వ సచివాలయంలో సంక్షేమ పైలాన్‌ను ఆవిష్కరించిన డాక్టర్ గీత హాసంతి

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



రెడ్డిగూడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ కర పత్రాలను అందిస్తున్న రాష్ట్రమంత్రి అంబటి



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన రాష్ట్రమంత్రి అంబటి

రాజుపాలెం: కొత్తగా పార్టీలో చేరేవాళ్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని రెడ్డిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలను మంత్రి దృష్టికి తేవడంతో అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరలా జగనన్నకు మద్దతు పలకాలని కోరారు. 225 ఇళ్లను సందర్శించి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. మాజీ సర్పంచ్ కె.యలమంద, ఎస్కే చాంద్‌బాషా, జడల సంతోష్, జడల ఆనంద్ అనే టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి రాష్ట్ర మంత్రి అంబటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ షేక్ జరీనాసాదుల్లా, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఎస్కే హుస్సేన్‌బీ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్కే బాషా, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎస్కే జానీ, ఎస్కే కమల్‌బాషా, చింతచెట్టు సుభానీ పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



మాదలలో సూచనలు చేస్తున్న ఉద్యానవనశాఖాధికారి సీహెచ్‌జనని

మాదల(ముప్పాళ్ళ): బెట్ట పరిస్థితుల్లో మొక్కలు భూమి నుంచి పోషకాలు తీసుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి, సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానవన శాఖాధికారి సీహెచ్ జనని చెప్పారు. మండలంలోని ఇరుకుపాలెం, మాదల గ్రామాల్లో సాగు చేసిన మిరప పంటను శుక్రవారం ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. మొక్కలు ఎదుగుదల పెంచుటకు గాను, యూరియా 10–20 గ్రాములు, పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు, స్థూల పోషకాల మిశ్రమం(19:19:19) 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒకసారి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

సవరణ

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మాచర్ల బ్రాంచి వారు ది.16/10/2023న యర్ల శివశంకరరావు గారి కుమారుడు యర్ల వేణుగోపాల్ గారికి సంబంధించిన ప్రకటనలో డాక్యుమెంట్ నెం. 4975/2023 గా చదువుకోగలరు.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ
న్యాయవాదులు, 2వ లైను, లక్ష్మీపురం, గుంటూరు.
9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా నా క్లయింట్ శ్రీ కారుమూరు రాజశేఖర్ రెడ్డి S/o స్వర్గీయ శ్రీ కె. బుచ్చినాగిరెడ్డి, N/o ఇంటి నెంబర్ 2-172, పాత మల్లయ్యపాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522019 వారు శ్రీ బుచ్చినాగిరెడ్డి యొక్క చట్టబద్ధ వారసులలో ఒక్కరై యున్నారు. ప్రస్తుతం నా క్లయింట్ అమెరికాలో ఉంటున్నారు మరియు నా క్లయింట్‌కు ఇటీవల తెలియ వచ్చినది ఏమనగా అతని సోదరుడు శ్రీ కారుమూరు శ్రీనివాస రెడ్డి మరియు ఇతరులు ఎటువంటి హక్కు లేకుండానే హక్కు ఉన్నట్లుగా కొన్ని దస్తావేజులు సృష్టించి దిగువ షెడ్యూల్ ఆస్తులను అన్యాక్రాంతం చేయుటకు / తనఖా పెట్టుటకు/ లీజుకు ఇచ్చుటకు ప్రయత్నం చేస్తున్నారు.

షెడ్యూల్ ఆస్తి వివరాలు:

షెడ్యూల్-A : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, పాతమల్లయ్య పాలెం గ్రామం వద్ద D.No.471-2 లోని ఎ.01-01 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

షెడ్యూల్-B : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, వంగిపురం గ్రామం వద్ద D.No.177-2A/2 లోని ఎ.00-90 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

కావున ఈ ప్రకటన ద్వారా సాధారణ ప్రజానీకమంతటినీ హెచ్చరించునదేమనగా నా క్లయింట్ శ్రీ కారుమూరు రాజశేఖర్ రెడ్డి S/o స్వర్గీయ శ్రీ కె. బుచ్చినాగిరెడ్డికి తెలియకుండా లేదా వీరి సమ్మతి లేకుండా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి శ్రీ కారుమూరు శ్రీనివాస రెడ్డి S/o స్వర్గీయ శ్రీ కె. బుచ్చినాగిరెడ్డితో అమ్మకం/ తనఖా పెట్టుట/ లీజు లాంటి ఎట్టి వ్యవహారాలు కుదుర్చుకోరాదు. పైన తెలిపిన ఆస్తికి సంబంధించి థర్డ్ పార్టీలతో ఏవేని వ్యవహారాలు జరిపినట్లయితే అవి నా క్లయింటును కట్టడి చేయజాలవు మరియు అవి వారి సొంత పూచీ మరియు వ్యయంపై చేసినవి అవుతాయి.

సం/- ఎ. శ్రీనివాసరావు, బి. శివరామిరెడ్డి, పి. స్వర్ణ సౌందర్య
అడ్వకేట్స్
ఫ్లాట్ నం.106, వెంకటేశ్వరనగర్ కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040. సెల్: 9848288436

పాలిస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండించిన సీపీఎం

సత్తెనపల్లి: పాలిస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను వెంటనే నిలిపివేయాలని సీపీఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం జరిగిన పాలస్తీనా సంఘీభావ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభకు సీపీఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల అధ్యక్షత వహించారు. పెండ్యాల మహేష్ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ గత 25 రోజులుగా సాగిస్తున్న మారణ కాండకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే 10 వేల మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వీరిలో మహిళలు, చిన్నారులు అత్యధికంగా ఉన్నారన్నారు. అనేక మంది జర్నలిస్టులు మరణించారని, వేలాది మంది ఆసుపత్రుల పాలయ్యారన్నారు. సుమారు 23 లక్షల మంది ప్రజలు నివసిస్తున్న గాజా ప్రాంతం బాంబుల దాడులతో అతలాకుతలమైందని, చివరకు ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రజలు అల్లాడిపోతుండటం అక్కడ నెలకొన్న భయంకర పరిస్థితులను తేటతెల్లం చేస్తోందన్నారు. ప్రపంచ దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మెజారిటీ తీర్మానం చేసి యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని విజ్ఞప్తి చేసినా ఇజ్రాయెల్ ఖాతరు చేయడం లేదన్నారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ప్రకటించేందుకు ఐరాస, మనదేశం గట్టిగా పూనుకోవాలన్నారు. ప్రపంచ మానవాళి నుంచి స్పందన, ఒత్తిడి, సంఘీభావం పెద్దఎత్తున పెరగాలన్నారు. సమావేశంలో సీపీఎం ముప్పాళ్ళ మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పొట్టి సూర్యప్రకాష్‌రావు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.హరి పోతురాజు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సభ్యుడు జగన్, చేనేత కార్మిక సంఘం నాయకులు అనంత వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్



పెదకూరపాడులో జరిగిన ర్యాలీ

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి

పెదకూరపాడు: గాజాలో కొనసాగిస్తున్న భీకర యుద్ధాన్ని నిరసిస్తూ పెదకూరపాడులో శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గాజాలో అమాయక ప్రజలు, పిల్లలు, మహిళలపై అతి కిరాతకంగా చేస్తున్న దాడులను వెంటనే ఆపాలన్నారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందచేశారు.

గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణ

దొడ్లేరు(క్రోసూరు): మండలంలోని దొడ్లేరు రైతు భరోసా కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం వ్యవసాయ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ శివకుమారి పాల్గొని మాట్లాడుతూ వరి విత్తనాలు పాత గోనె సంచులలో కాకుండా కొత్త గోనె సంచులలో గాలి వచ్చే విధంగా నిల్వ ఉంచుకోవాలన్నారు. రంగు, ఎత్తును బట్టి కేళీల ఏరి వేత అనేది చేయవచ్చునన్నారు. కోత కోసేటప్పుడు మిషన్‌తో కాకుండా మనుషులతో కోయించవచ్చునని తెలియజేసారు. జిల్లా డీడీఏ శివకుమారి మాట్లాడుతూ పంటలపై ఖర్చు తగ్గించుకుని దిగుబడి వచ్చే విధానాలను రైతులు పాటించాలన్నారు. అదేవిధంగా మిరపలో తెగుళ్ల నివారణ మందులను తెలియజేసారు. ఏడీఏ హనుమంతరావు, ఏవో వేణుగోపాల్ పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రీసర్వేతో భూముల లెక్కలు పక్కాగా

యడ్లపాడు: రీ–సర్వేతో భూముల లెక్కలు పక్కాగా రూపుదిద్దుకుంటాయని తహసీల్దార్ వైవీబీ కుటుంబరావు చెప్పారు. మండలంలోని గుత్తావారిపాలెం, దింతెనపాడు గ్రామాల్లో శుక్రవారం 'జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకం'(స్వమిత్వ)పై గ్రామసభలు అధికారులు ఏర్పాటు చేశారు. ఈసభలో తహసీల్దార్, ఈవోపీ ఆర్డీ వరూధిని అయా గ్రామప్రజలకు రీసర్వే గురించి పలు అంశాల్ని తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా ఉన్న భూ వివాదాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లావ్యాప్తంగా తొలుత వ్యవసాయ భూము లకు సర్వే నిర్వహిస్తూ వాటి సరిహద్దులతో సహా హక్కు పత్రాలను అందిస్తుందన్నారు. అలాగే పంచాయతీల్లో ఉన్న గృహాలకు సైతం స్వమిత్వా పథకం ద్వారా స్థల హద్దులను గుర్తించి గృహ యజమానులకు శాశ్వత హక్కు పత్రాలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఫేజ్–1 కింద ఎంపికైన గుత్తావారిపాలెం, దింతెనపాడు గ్రామాల్లో నివాసాలకు రీసర్వే చేయగా, గుత్తావారిపాలెంలో నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. సదరు గ్రామంలో నివాసాలు 6.82 ఎకరాల్లో ఉండగా, వాటికి సంబంధించిన పంచాయతీ పార్సిల్ నంబర్లు 232 వచ్చాయన్నారు. దింతెనపాడులో 9.92 ఎకరాల్లో 553 పీపీఎల్ నంబర్లను గుర్తించినట్లు వెల్లడించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(సత్తెనపల్లి, పెదకూరపాడు)
99516 02950
Office mail : sakshigntadvt@gmail.com